# తెలియని నిజం

సరోజినీదేవి



రాజేష్ మనసంతా గజిబిజిగా వుంది.

అలా వుండటం అతనికి కొత్త కాదు. కాని ఆరోజు మరింతగా బాధని అనుభవిస్తున్నాడు. అ సవ్యస్థ ఆలోచనల్తో అలవాటయి బార్‌లోకి నడిచాడు. అలా రెండు గంటలు తాగాడు. మైకం కమ్మినా ఒళ్ళు తిమ్మిరెక్కినా మనసు మాత్రం ఆలోచనల ఒరవడిని దాటలేనంత వుంది 'ఛీ ఛీ! వెధవ బ్రతుకు, వెధవ జీవితం" అని గొణుక్కున్నాడు చిన్నగా.

తన ఈ దుస్థితికి, ఈ పతనానికి ఈ దురలవాట్లకి కారణమైన భార్య గుర్తొచ్చింది. భార్య! తను కలలు కని, ఆనంద శిఖరాలు అధిరోహించాలని తహతహలాడిన పెళ్ళే అయింది. ఆ కలల సుందరి వచ్చింది. అయినా జీవితం మాత్రం దుర్భరమయింది. ఇలా చేస్తుందని తను ఊహించాడా? నో! తన ఊహలు ఎంతసేపూ గాల్లోనే తేలియాడాయి

పెళ్ళయి రెండేళ్ళు గడిచేసరికి జీవితం మీద విరక్తి ఇంతగా పెరిగిపోయిందంటే తను ఎంతగా నరకాన్ని అనుభవించాడన్న మాట. ఎంతసేపూ పుటిల్లూ, వారానికి అయిదారు సినిమాలు. డబ్బు పెత్తనం. భర్త ఆలస్యంగా యింటికి రాకూడదనడం. స్నేహితులు, స్నేహితురాళ్ళు అత్తమామలు. ఆడబిడ్డలు – యివన్నీ ఆమె యిష్టంగా సాగనిచ్చినందుకే తనకి ఈ నరకం?

ఏ భర్తయినా ఎన్నాళ్ళు భరిస్తాడు? నిలదీసి యివన్నీ తగవంటే దాన్ని పుట్టింట్లో చెప్పడం? ఆ చెప్పడంలో చేర్పులూ' మార్పులూ?

'ఓహ్! ఎన్నిమాటలన్నారు! ఆడపిల్లనిచ్చిన తల్లి తండ్రులేనా? కూతురు చెప్పిందే వేదవాక్కుగా తీసుకుని తనకి లేని ముండ, తాగుడు గురించి ప్రస్తావించడం, హెచ్చరించడం, జాగ్రత్త అని బెదిరించడం యివన్నీ మనసున్న మనిషిగా, పౌరుషాన్ని చంపుకుని ఎలా భరించగలిగాను? యింకా ఎలా బ్రతుకుతున్నాను? నో! యిదే నా ఆఖరి రాత్రి! ఈ రోజుతో నా జీవితానికే విముక్తి కలిగించాలి.'

'కన్న తలిదండ్రుల మూర్ఖత్వంతో వాళ్ళ అభిమానాన్ని పొందలేకపోయాడు తను! స్నేహితులే సర్వం అనుకుంటూంటే పెళ్ళయి, ఆ పెళ్ళాం అనుమానాలకి గురై వాళ్ళని వదులుకొని తన వ్యక్తిత్వాన్ని చంపుకొన్నాడు ఏనాడో. కాని యిప్పుడు శృతిమించిన తన భార్య మూర్ఖత్వం, తన బ్రతుకుని బజారు పాలు చేసింది. అందుకే యిక అనవసరం అని నిర్ణయించుకు తన యింటికి తిరిగొచ్చేశాడు....'

నిర్మానుష్యంగా వున్న యింట్లో బెడ్ లైటు వెలుగులో మంచంపై పడుకొని టవల్ మెడచుట్టూ చుట్టి ముడివేశాడు. ఆ ఉదయమే అమ్మగారింటికి పేరంటంఅంటూ వెళ్ళిన భార్య రాధకి తన భర్త చేయబోయే ఓ అసామాన్య సాహసం గురించి తెలిస్తే ఏం చేసేదో కాని విధి విచిత్రమైంది. పేరంటంనుంచి వస్తూ, రాయి తగిలి కిందపడి దెబ్బతగిలి, అది సాయంత్రానికి బాగా నొప్పిచేసి వాచిపోయింది. వాళ్ళ అన్నయ్యతో నొప్పి తగ్గడానికి టాబ్‌లెట్స్ తెప్పించుకుని వేసుకుంది, అవే ఆమె జీవితానికి ముప్పుతెచ్చేస్తున్నాయని తెలియక. అంతేపుత్తుగా. కళ్ళు తిరుగుతున్నాయంటూ పడిపోయింది. అక్కలు. అమ్మ అంతా కంగారుపడి డాక్టర్ని పిలిచారు.

మరో గంటలో జరగాల్సింది జరిగిపోయింది. రాధ ప్రాణం అనంతంలో కలిసిపోయింది. ఇల్లంతా ఏడుపులతో ఘొల్లుమంది.

* * *

రాజేష్ తన మెడకి టవల్ ముడిని బిగించి కొంచెం కొంచెంగా లాగి బిగుతు చేస్తున్నాడు. మరి కొద్ది నిమిషాల్లో తన ప్రాణం ఏబాధా లేని లోకాల్లోకి వెళుతుంది. తృప్తిగా ఆఖరిగా గాలి పీల్చి వదిలేసి చేతుల్ని టవల్‌మీదికి పోనిచ్చాడు.

అంతలో– తలుపు దబదబా బాదుతూ "బావా-బావా" అంటూ బావమరిది పిలుపు.

ఆఖరి నిమిషంలో తనకి ఆనందకరమైన సన్నివేశాన్ని చెడగొట్టినందుకు విసుక్కుంటూ, ఇంత అర్ధరాత్రి బావమరిది ఎందుకొచ్చాడా? అనుకుంటూ తలుపు తీశాడు.

"బావా! రాధ చచ్చిపోయింది" అంటూ ఏడుపు మొదలుపెట్టాడు.

ఒక్కసారిగా షాక్ తగిలినట్లయింది, రాజేష్‌కి. "ఏమిటి? గోపాల్ ఏమంటున్నావ్ నువ్వు" అన్నాడు.

"ఔను బావా! రాధ చచ్చిపోయింది!" అన్నాడు మళ్ళీ.

"రాధ చచ్చిపోయిందా? ఎలా?" ఇది కలా నిజమా, అర్థంగాని అయోమయంలో

## రాతిలో ప్రాణం!

రంధి సోమరాజు

ఒక్కసారి గట్టిగా అరచి సుబ్బారావు, "రాతిలో ప్రాణముందని నేను ప్రూవ్ చేస్తానురా........"అన్నాడు గోదారి గట్టున కూర్చొని.

"నోరు ముయ్యరా...."ఎగతాళిగా నవ్వే శాడు నేస్తగాడు సత్యం.

"సరాగాలు కాదు.... నిజంగానే........" అన్నాడు మళ్ళీ సుబ్బారావు "పందెం! ఓపికుంటే చూసుకో" అంటూ.

"అంతగా కాఫీకి డబ్బుల్లేకపోతే చెయ్యి చాపకూడదూ పర్సు రడీగానే వుంది విప్పి రెయ్యడానికి." సత్యం చురక తగిలించాడు.

"నిజం....కాని నువ్వు డబ్బు దురద మనిషివిగా....పోస్తాను చూడువేణ్ణీళ్ళు...."

"వండ్రఫుల్....వండ్రఫుల్ .... మైడియర్ ప్రహ్లాదుడుగారూ సందుగొందుల్లో రాళ్ళతో తై తక్కలాడి వస్తున్నట్లుందే?" సత్యం కిలకిల నవ్వాడు.



"వారే ఫూల్. దోన్టాక్ నాన్సెన్స్.... ఇప్పుడు నిన్ను గోదాట్లోకి తోసేస్తాను.

ఏమౌతావో చెప్పు.... ఊ...."

సత్యం పగలబడి నవ్వాడు.

నవ్వి."బుడుంగున మునిగిపోతాను...." అన్నాడు.

"ఆ....ఆ.... అదే....అంతే జరుగుతుంది. ఆ తరువాత ఏమి జరుగుతుందో చెప్పు" సన్నగా నవ్వుతూ సుబ్బారావు అన్నాడు.

"చచ్చి నీళ్ళ మీద తేలుతాను...."

"నిజం అంతే.... ప్రాణం వున్నప్పుడు మునిగిపోయావు.అది లేనప్పుడు అంతకన్న ఎక్కువ బరువున్నా తేలిపోయావు. అవునా.... మరి యిప్పుడొక రాయిని నీళ్ళల్లోకి విసిరెయ్యి.... ఏమౌతుందో చెప్పు! అట్లా గుడ్లు పైకి తేలేసి చూస్తావేం! చెప్పు.... రాయికి ప్రాణం వుందంటావా లేదా.... ఊ...." అంటూనే వున్నాడు.

గోదావరి గలగల నవ్వుతూనే వుంది!

---

పడి తెల్లమొగం వేశాడు రాజేష్.

"అవన్నీ తరవాత! ముందు నువ్వు రా బావా!"-ఇద్దరూ అచేతనంగా నడుస్తూ వాళ్ళ యిల్లు చేరారు.

గుమ్మంలో నిండు ముసుగుతో రాధ! ప్రక్కనే దహనానికి పాడె. తదితర ఏర్పాట్లు. అప్పటికిగాని జరిగింది నిజమని తెలియలేదు అతనికి. అయినా కన్నీరు లేదు, గుండెలో బాధలేదు. ఏదో నిర్లిప్తత. అంతకుమించి మౌనం! స్థాణువులా నిల్చున్న అతని బుజమ్మీద చేయివేశాడు ఊరడించా డాని కన్నట్లు రాజేష్ తోగల్లుడు. తలతిప్పి చూస్తూ "ఎలా జరిగిందండి?" అనగలిగాడు. దానికాయన "ఎబార్షన్" అని చెప్పాడు. మరో నాలుగు గంటల్లో అందరి రాకతో కన్నీళ్ళ పరవళ్ళు దాటి. మంటల కౌగిళ్ళలో భగ్నమై మసై పోయింది రాధ.

కాని రాజేష్‌కి అర్థం కానిదయింది రాధ చావు. లోకమంతా తనని భార్య హంతకుడిగా. మరో అమ్మాయి మైకంలో హత్య చేశాడని కోడై కూస్తున్నా. అతనికి మాత్రం అంతుబట్టనిదయింది. ఎబార్షన్. మూడో నెల గర్భిణీ ఏమిటి? ఇది నిజమా? మరణానికి ముందు రాధ గర్భవతా? కాదు. అది తనకీ. రాధకీ మాత్రమే తెలిసిన సత్యం.

సంవత్సరంక్రితం పుట్టిన పాప మరణానికి తన అజాగ్రత్త. చేతకాని తనం కారణం అని వాదించి. అప్పట్నుంచి ఆమెని తాకనైనా తాకకుండా వున్నప్పుడు ఆమె గర్భవతి ఎలా అవుతుంది? అలా కాకుండా మరో మార్గం ఆలోచించడానికి. ఆమె శీలం.పవిత్రత తనకి తెలుసు నిప్పని. మరి ఆత్మహత్యకూడా చేసుకోదని తెలుసు. అయితే ఎలా చచ్చిపోయింది?రోజులు గడుస్తున్నా. కాలం పరిగెడుతున్నా. అంతుచిక్కని ఆమె మరణం గురించి ఆలోచిస్తూ ఆవేదనపడ్తూ. తాగుడికి బానిసై మనిషిగాగాక మరమనిషిలా. జీవచ్ఛవంలా బ్రతుకుతున్న రాజేష్‌కి ఎప్పుడు తెలిస్తుంది నిజం? ఎలా తెలుస్తుంది ఆమె మరణ రహస్యం? కాని అతను మాత్రం ఆమెకైనా తాను నిర్దోషినని తెలుస్తే చాలు అని వాపోతున్నాడు.

అతన్ని గురించి ఆలోచించే తలిదండ్రులు మాత్రం రాధ మరణంతో కష్టాలు గట్టెక్కాయని ఇక ఏ సమస్యా లేదని. తమ కొడుక్కి ఇదంతా ఓ పీడకలగా దాన్ని మరిచి మళ్ళీ మరో సంబంధం చేస్తే అన్నీ మామూలైపోయి రాజేష్ మళ్ళీ మామూలు మనిషవుతాడు అనడం యథార్థమేనా?


# ఇది మీకు చాలా ఉపయోగం

మీకు "వ్యవహారదర్శిని" అనే తెలుగు పుస్తకం చాలా ఉపయోగం. అందులో ఆస్తికొన్నా అమ్మినా తీసుకోవలసిన జాగ్రత్తలు, వ్యాపార, పరిశ్రమలకెలాంటి లైసెన్సులు తీసుకోవాలి, అన్ని మతాల వివాహ, విడాకుల నిబంధనలు, స్త్రీ పురుషుల ఆస్తిహక్కులు, చెడ్డవారితో ప్రమాదం రాబోతే పోలీసురక్షణకు ఎవరికెలా వ్రాయాలి. ఇండ్లస్థలాలకెలా ధరఖాస్తు పంపాలి. లాడ్జింగుల్లో వ్యభిచారనిరోధ రూల్సు, వాటినుంచి రక్షణ వివరాలు. మీరు తెలుసుకోదగిన అనేక చట్టాల వివరాలు, నోట్లు, దస్తావేజులు, ఒప్పందాలు, పిటిషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు, ఎలా వ్రాయాలి. వాటి వివిధ నమూనాలు అందున్నాయి. పుస్తకం ధర రూ.12 వి.పి. పోష్టు ఖర్చు రూ.3 అదనం. దేశసేవ ప్రచురణలు, నెం.2 ఇందిరానగరు, వెంగళరావు నగరు టాంకు సమీపాన, హైదరాబాదు-500890 కు, మీ ఉపయోగానికి వ్యవహారదర్శిని పుస్తకం ఒకటి వి.పి. పోష్టు ద్వారా పంపించమని నేడే ఉత్తరం వ్రాయండి. ఇది మీ వ్యవహారాల సామర్థ్యాన్ని పెంచుతుంది.



డా॥ వి. వి. కె. రావ్, B.A.

వైద్య విద్వాన్, వైద్యాచార్య, సెక్సు స్పెషలిస్ట్

వివాహము వాయిదా వేయనవసరం లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.



రావూస్ క్లినిక్

టి బి. రోడ్, తెనాలి.

ఫోన్ : 3700 & 4010.

SUVARNA